ఎక్సెల్ అమ్మి.. మరోటి చోరీ చేసి

- యథేచ్ఛగా తిరుగుతున్న దొంగ.. పట్టుకుని అరెస్ట్ చేసిన పోలీసులు

ఎల్లారెడ్డిపేట, జూన్ 26: టీవీఎస్ ఎక్సెల్ చోరీ చేసి పాత ఇనుప సామగ్రి దుకాణంలో అమ్మి.. మరో టీవీ ఎక్సెల్ చోరీచేసి.. యథేచ్ఛగా తిరుగుతున్న దొంగను తిరుగుతూ ఎల్లారెడ్డిపేట పోలీసులకు చిక్కిన ఘటనను డీఎస్పీ చంద్రశేఖర్ బుధవారం వెల్లడించారు. పోలీసులు అందించిన వివరాల ప్రకారం చందుర్తి మండలం బండపల్లికి చెందిన షేక్ మహబూబ్ నారాయణపూర్‌లో బంధువుల ఇంటిలో ఉంటున్నాడు. జనవరిలో వెంకటాపూర్ శివారులోని సాయిబాబా ఆలయంలో హుండీ నగదుతోపాటు సాయిబాబా, ఆవుదూడ విగ్రహాలను దొంగిలించి బొప్పాపూర్‌కు చెందిన అనరాసి కిష్టయ్య ఇనుప సామగ్రి దుకాణ యజమానికి విక్రయించాడు. నెల రోజుల క్రితం వేములవాడలో ఓ టీవీఎస్ ఎక్సెల్‌ను ₹5వేలకు, జూన్‌లో బైక్‌ను, అదే పాత ఇనుప సామగ్రి షాప్‌లో విక్రయించాడు. అదే రోజు (21.06.2024) ఇంటికెళ్లి రాత్రి మరో టీవీఎస్ ఎక్సెల్‌ను దొంగిలించి యథేచ్ఛగా తిరుగుతుండగా, ఎల్లారెడ్డిపేటలో పోలీసులు బుధవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా వారికి చిక్కాడు. స్క్రాప్ దుకాణంలో అమ్మిన ఎక్సెల్ వాహనాలను చూపించగా, ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు. ఇక్కడ సీఐ శ్రీనివాస్‌గౌడ్, ఎస్ఐ రమాకాంత్ ఉన్నారు.

జూనియర్ కళాశాల వినూత్న ప్రచారం

జిల్లా కేంద్రంలోని నేతన్న చౌరస్తాలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రచార ఫ్లెక్సీ

సిరిసిల్ల టౌన్, జూన్ 26: విద్యా సంవత్సరం ప్రారంభమైందంటే చాలు పలు ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రచారాలతో హోరెత్తిస్తాయి. భారీ ఖర్చులతో ఫ్లెక్సీలు, పత్రికా ప్రకటనలు, కరపత్రాలు పంపిణీ చేయడం సాధారణంగా చూస్తూనే ఉంటాం. ప్రైవేట్‌తో పోలిస్తే ప్రభుత్వ విద్యాసంస్థల ప్రచారం తక్కువగానే ఉంటుంది. సిరిసిల్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మాత్రం ఇందుకు పూర్తిగా భిన్నంగా ప్రచారంలో దూసుకుపోతుంది. ప్రిన్సిపాల్ రఘునందన్ తనదైన శైలిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ల సంఖ్యను పెంచేందుకు కృషి చేస్తున్నారు. ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థుల మార్కులు, ఫొటోలతో సిరిసిల్లలోని ప్రధాన జంక్షన్ నేతన్న చౌక్‌లో హోర్డింగ్‌పై భారీ ఫ్లెక్సీని ఏర్పాటు చేయించారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదవడం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరిస్తూ రూపొందించిన ఫ్లెక్సీ ప్రజలను ఆకర్షిస్తోంది. ప్రైవేట్ విద్యా సంస్థలకు దీటుగా భారీ ఫ్లెక్సీ ఏర్పాటు చేసి అడ్మిషన్ల సంఖ్యను పెంచేందుకు ప్రిన్సిపాల్ రఘునందన్ కృషి చేస్తుండగా, స్థానికులు ఆయనను అభినందించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

పాస్‌పోర్ట్ పోయినది

★**బూస హరికృష్ణ** తండ్రి: లక్ష్మీనారాయణ, నివాసం: ఇ.నెం. 7-37/2, కొత్తపల్లి (హ) మా ఇంటి నుండి కరీంనగర్‌కు బైక్ పై వెళ్ళుచుండగా పాస్‌పోర్ట్ పోయినది. పాస్‌పోర్ట్ నెం. H2029312, దొరికిన వారు సంప్ర. సెల్: 77949 66063.
NTK-319937

NAME CHANGE

★**I, BANUKA JAMUNA @ KERITHI GANGAJAMUNA,** H.No. 2-1-88, Jagtial T.G. Before Marriage KERITHI GANGAJAMUNA After Marriage changed my Name as **BANUKA JAMUNA W/o SRINIVAS.**
NTK-319938

NAME CHANGE

★**Racha Krithvik S/o Rahul** H.No. 9-5-20, Opp: New Busstand Sircilla Town & Mandal, Rajanna Sircilla Dist, My Name was changed as **Racha Harshith S/o Rahul.**
NTK-319869

PASSPORT LOST

★Tejavath Ramesh S/o Chandru R/o Muccharla Gambhiraopet mandal Rajanna Sircilla Dist, my pass port No. L7315284 Lost travelling from Kamareddy to Linganapet any one find Please call me 9573790533.
NTK-319870

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వేములవాడ రూరల్: వట్టెంలో ప్రతిజ్ఞ చేస్తున్న యువకులు, పోలీసులు

రుద్రంగి: మానవహారం నిర్వహించి డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

తెలంగాణచౌక్: మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్ మహాజన్

మాదకద్రవ్యాలను నిర్మూలిద్దాం

- జిల్లా వ్యాప్తంగా యాంటీ డ్రగ్స్ డే
- పలు గ్రామాల్లో విద్యార్థులతో అవగాహన ర్యాలీలు

జిల్లా వ్యాప్తంగా బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. మాదకద్రవ్యాలు వాడితే కలిగే అనర్థాలను వివరిస్తూ విద్యార్థులతో కలిసి గ్రామాల్లో అవగాహన ర్యాలీలు చేపట్టారు. డ్రగ్స్‌ను నిర్మూలించి బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం మాదకద్రవ్యాలను వినియోగించబోమని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

– వేములవాడ/ తెలంగాణచౌక్/ ఇల్లంతకుంట/గంభీరావుపేట/ రుద్రంగి/ ఎల్లారెడ్డిపేట/ వీర్నపల్లి/ వేములవాడ రూరల్/చందుర్తి/ ముస్తాబాద్, జూన్ 26

చందుర్తి: మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామంటూ విద్యార్థులు, యువతతో ప్రతిజ్ఞ చేయిస్తున్న సీఐ వెంకటేశ్వర్లు

జిల్లా కేంద్రంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమానికి ఎస్పీ అఖిల్‌మహాజన్ హాజరై మాట్లాడారు. గంజాయి, మత్తు పదార్థాలకు యువత బానిసై.. బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని, వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాలను సమూలంగా నిర్మూలించడంలో యువత, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని తెలంగాణ స్టేట్ యాంటీనార్కోటిక్ బ్యూరో నంబర్ 871 26-71111 లేదా డయల్ 100కి కాల్ చేసి అందించాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర కళాశాల మైదానం నుంచి అంబేద్కర్‌చౌక్, నేతన్నచౌక్ మీదుగా గాంధీ చౌరస్తా వరకు అవగహన ర్యాలీ ఉత్సాహంగా సాగింది. అంతరం విద్యార్థులందరూ కలిసి ప్రతిజ్ఞ చేశారు.

- వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ నుంచి రాజన్న ఆలయం వరకు పోలీసులు, ఎక్సైజ్ పోలీస్ అధికారులు అవగాహన ర్యాలీలో తీశారు. యువత మత్తు పదార్థాలకు అలవాటుపడి నిండు జీవితాన్ని పాడు చేసుకుంటున్నారని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రమోద్‌కుమార్ ఆవేదన చెందారు. డ్రగ్స్‌కు బానిస కాకుండా ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలన్నారు. అవగాహన ర్యాలీలో పట్టణ సీఐ వీరప్రసాద్, ఎక్సైజ్ సీఐ రాజశేఖర్‌రావు, ఎస్ఐలు అంజ య్య, గోపాల్‌రెడ్డి, ఎల్లాగౌడ్, శ్రీనివాస్ ఉన్నారు.
- రుద్రంగి మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి ఎస్ఐ అశోక్, ఉపాధ్యాయులు ర్యాలీ తీశారు. మాదకద్రవ్యాల వాడకంతో కలిగే దుష్ప్రభావాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాలను కలిసికట్టుగా నిర్మూలించేందుకు ప్రతిఒక్కరూ ముందుకురావాలన్నారు. ఇక్కడ కళాశాల ప్రిన్సిపాల్ పులి గంగయ్య, హెచ్ఎం సమ్మరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.
- గంభీరావుపేట మండల కేంద్రంలోని పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ డే నిర్వహించారు. కేజీ టూ పీజీ విద్యాలయం నుంచి గాంధీ విగ్రహం వరకు విద్యార్థులు ఫ్లకార్డులు పట్టుకుని అవగాహన ర్యాలీ తీశారు. ఇక్కడ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్‌నాయక్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.
- ఎల్లారెడ్డిపేటలో మాదకద్రవ్యాల నిర్మూలనపై పోలీస్‌శాఖ ఆధ్వర్యం లో పోలీస్‌స్టేషన్ నుంచి కొత్త బస్టాండ్ వరకు డ్రగ్స్ అవేర్‌నెస్‌పై ర్యాలీ తీశారు. మాదకద్రవ్యాలను వినియోగించబోమని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఇక్కడ ఎస్ఐ రమాకాంత్ ఉన్నారు.
- ఇల్లంతకుంట మండల కేంద్రంలో యాంటీ డ్రగ్స్ డే సందర్భంగా విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. డ్రగ్స్ నిర్మూలన అందరి బాధ్యత అని ఎస్ఐ రాజు గౌడ్ పేర్కొన్నారు. మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉంటూ.. బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని సూచించారు.
- ముస్తాబాద్ మండల కేంద్రంలోని అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహించారు. మత్తు పదార్థాల వినియోగంతో కలిగే అనర్థాలను వివరిస్తూ విద్యార్థులతో కలిసి పోలీసులు అవగాహన ర్యాలీ తీశారు. ఇక్కడ సీఐ సదన్ కుమార్, ఎస్ఐ శేఖర్‌రెడ్డి, హెచ్ఎంలు ఉన్నారు.
- వీర్నపల్లి మండల కేంద్రంలో ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. మత్తు పదార్థాలకు బానిసైతే మనిషి ఆలోచన విధానం, పరిజ్ఞానం తగ్గతుందని ఏఎస్ఐ రాజిరెడ్డి పేర్కొన్నారు.
- వేములవాడ రూరల్ మండలం వట్టెం, మర్రిపల్లి, చెక్కపల్లి గ్రామాల్లో మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ డగ్స్ నిర్మూలనకు సహకారం అందించాలన్నారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి, ర్యాలీ తీశారు. ఇక్కడ వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి, మాజీ ఎంపీపీ రంగు వెంకటేశ్‌గౌడ్, వకుళాభరణం శ్రీనివాస్, మల్లేశం, ప్రవీణ్, తదితరులు ఉన్నారు.
- చందుర్తి మండల కేంద్రంలో జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులతో కలిసి సీఐ వెంకటేశ్వర్లు అవగాహన ర్యాలీ నిర్వహించారు, డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఇక్కడ ఎస్ఐ శ్రీకాంత్, ప్రిన్సిపాల్ మల్లేశం, అధ్యాపకులు ఉపాధ్యాయులు ఉన్నారు.

ఇల్లంతకుంట: మండల కేంద్రంలో అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

వేములవాడ: ర్యాలీ తీస్తున్న విద్యార్థులు, టీచర్లు, పోలీసులు

సెస్ అభ్యున్నతే ప్రథమ లక్ష్యం

సెస్ మహాసభలో మాట్లాడుతున్న చైర్మన్ చిక్కాల రామారావు

సిరిసిల్ల టౌన్, జూన్ 26: సంస్థ అభివృద్ధే ప్రథమ లక్ష్యంగా పాలకవర్గం పని చేస్తున్నదని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని పద్మనాయక కల్యాణ మండపంలో బుధవారం సెస్ 50వ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సెస్ చైర్మన్ చిక్కాల మాట్లాడుతూ, 1970లో ప్రారంభమైన సెస్ సంస్థ 54వ సంవత్సరంలోకి విజయవంతంగా చేరుకుంటున్నదని తెలిపారు. ప్రస్తుతం 2,76,568 మంది వినియోగదారులతో సంస్థ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నదని చెప్పారు. మెట్ట ప్రాంతమైన సిరిసిల్లలో సెస్ ఏర్పాటు ద్వారా నిరంతర విద్యుత్ సరఫరాతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడినట్లు పేర్కొన్నారు. షోలాపూర్‌గా పేరుగాంచిన సిరిసిల్లలో వస్త్ర పరిశ్రమకు సబ్సిడీ విద్యుత్‌ను అందిస్తూ నేతకుటుంబాలు, కార్మికులకు చేయూత అందిస్తున్నట్లు చెప్పారు. టెక్స్‌టైల్ పార్క్, అపెరల్ పార్కు వంటి పారిశ్రామిక ప్రాంతాల్లో ప్రత్యేక సబ్‌స్టేషన్ ఏర్పాటు చేసి పరిశ్రమల అభివృద్ధికి దోహదపడుతున్నట్లు చెప్పారు. గృహజ్యోతి లబ్ధిదారులకు రూ.3.30కోట్లు సబ్సిడీ అందించినట్లు తెలిపారు. లోఓల్టేజీ, విద్యుత్ చౌర్యం, సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సెస్ పరిధిలో అదనపు 33/11కేవీ విద్యుత్ ఉపకేంద్రాల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, అదేవిధంగా ఎన్‌పీడీసీఎల్‌కు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. జిల్లాలో 132/33కేవీ విద్యుత్ కేంద్రాలు తంగళ్లపల్లి, బోయినపల్లి మండలాల్లో ఏర్పాటు కోసం ట్రాన్స్‌కోకు ప్రతిపాదనలు పంపామన్నారు. అనంతరం సెస్ ప్రతినిధులు సంస్థకు సంబంధించిన అంశాలను ప్రస్తావించగా, చైర్మన్ వారికి సమాధానం ఇచ్చారు. ఇక్కడ సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, డైరెక్టర్లు, సెస్ ప్రతినిధులు, ఉద్యోగులు, తదితరులు ఉన్నారు.

కార్మికుల సమస్యలపై నిర్లక్ష్యం తగదు

కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు

కలెక్టరేట్, జూన్ 26: గ్రామ పంచాయతీ, మున్సిపల్ కార్మికుల సమస్యలపై నిర్లక్ష్యం తగదని, వెంటనే పరిష్కరించకుంటే చలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టి అసెంబ్లీని ముట్టడిస్తామని మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం రాజమల్లు హెచ్చరించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాకు వినతిపత్రం అందించారు. అనంతరం రాజమల్లు మాట్లాడుతూ, గ్రామాలు, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచడం కోసం కష్టపడి పని చేస్తున్న కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఏ ఒక్క సమస్య పరిష్కరించకపోగా, కనీసం వేతనాలు ఇవ్వడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా, ఇన్సూరెన్స్ సదుపాయాలు కల్పించి పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్దఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులందరితో కలిసి అసెంబ్లీ ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గుర్రం అశోక్, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మల్యాల నర్సయ్య, కార్యదర్శి అన్నలదాస్ గణేశ్, గురజాల శ్రీధర్, మున్సిపల్, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

సిరిసిల్ల రూరల్, జూన్ 6: యాంటీ డ్రగ్స్ డేను పురస్కరించుకుని తంగళ్లపల్లి మండల కేంద్రంలోని మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల నిర్మూలనలో యువత పాత్ర అంశంపై విద్యార్థులకు ఎస్పీ అఖిల్‌మహాజన్ సూచన మేరకు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు ఎస్ఐ సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా విజేతలకు గురువారం బహుమతులు అందిస్తామని వెల్లడించారు.

మనలో ఒకరే అసత్య ప్రచారం చేస్తున్నరు

- ఆకాశరామన్న ఉత్తరాలపై ఉద్యోగుల ఆగ్రహం

వేములవాడ, జూన్ 26: రాజన్న ఆలయ ఉద్యోగుల సర్వసభ్య సమావేశం అధ్యక్షుడు సంకెపల్లి హరికిషన్ అధ్యక్షతన బుధవారం ఉప్పుగడ్డ టీఎన్జీవో భవన్‌లో జరిగింది. సమావేశాన్ని ప్రారంభించగానే, ఆలయ ఉద్యోగులు ఆకాశరామన్న ఉత్తరాల ద్వారా అందుతున్న ఫిర్యాదులు, అసత్య ఆరోపణలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మనలో ఒకరే ఈ అసత్య ప్రచారాలు చేస్తున్నారంటూ సమావేశంలో వాపోయినట్లు తెలిసింది. ఫిర్యాదుదారుడు ఒక కార్యాలయ ఫైల్ రాసినంత సంక్షిప్తంగా దేనికి దానికిగా వివరిస్తూ శాఖల వారీగా ఆకాశరామన్న ఉత్తరాల ఫిర్యాదు తీరే మనలో ఒకరే ఈ ఫిర్యాదులకు దారి తీస్తున్నారని అనుమానం వ్యక్తం చేశారు. అలాగే ఆలయ ఉద్యోగులపై వస్తున్న మీడియా కథనాలు, వాటిపై ఉన్న తాధికారుల మందలింపుపై కూడా ఉద్యోగులు సమావేశంలో చర్చించారు. ఇకపై అందరూ ఐక్యంగా ఉండాలని సమస్యలు వచ్చినప్పుడు ఐక్యంగా నిలబడాలని కోరారు. కార్యాలయానికి అందుతున్న ఆకాశరామన్న ఉత్తరాలు, శాఖల వారీగా చేస్తున్న అసత్య ఆరోపణలపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని తీర్మానించినట్లు తెలిసింది. సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి కూరగాయల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఘనంగా శత వసంతోత్సవం

మల్లయ్యను సన్మానిస్తున్న కుటుంబ సభ్యులు

వేములవాడ రూరల్, జూన్ 26: మున్సిపల్ పరిధిలోని నాంపెల్లికి చెందిన మెరుగు మల్లయ్య వంద సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో బుధవారం శత వసంతోత్సవాన్ని కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. వందేండ్లు పూర్తి చేసుకున్న మల్లయ్య ఇప్పటికి ఆరోగ్యంగా ఉన్నాడు. మల్లయ్యకు ఏడుగురు కూతుళ్లు, ఇద్దరు కొడుకులు ఉన్నారు. మొత్తం 36మంది కుటుంబ సభ్యులుండగా బుధవారం సాయంత్రం శత వసంతోత్సవాన్ని కుటుంబ సభ్యులు కనుల పండుగగా నిర్వహించారు. మలయ్యను పూలమాలతో సత్కరించి కొడుకు, కూతుళ్లు పాదాభివందనం చేశారు.

ఎమ్మెల్యేను పరామర్శించిన మనోహర్‌రెడ్డి

వేములవాడ, జూన్ 26: చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి ఇటీవల మృతి చెందగా, బుధవారం హైదరాబాద్‌లో ఆయనను బీఆర్ఎస్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి పరామర్శించారు. ఇక్కడ ప్రముఖ వ్యాపారి కిరణ్‌రావు, రాష్ట్ర మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు అంజనీప్రసాద్, కిషన్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరం

వేములవాడ, జూన్ 26: వేములవాడ బార్ అసోసియేషన్ న్యాయవాదులకు ఫార్చ్యూన్ మెడికల్ దవాఖాన ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. బార్ కార్యాలయం ఆవరణలో న్యాయవాదులకు గుండెకు సంబంధించిన వైద్య పరీక్షలు, మధుమేహం ఇతర పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. దాదాపు వంద మంది వైద్యులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా దవాఖాన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కాలనీవాసులకు తాగునీరు

వేములవాడ, జూన్ 26: పట్టణంలోని 25వ వార్డు ప్రజలకు ప్యూరీఫైడ్ తాగునీటిని ఉచితంగా అందిస్తామని కౌన్సిలర్ గూడూరు లక్ష్మి మధు తెలిపారు. బుధవారం మార్కండేయనగర్‌లోని నివాసంలో ప్యూరీఫైడ్ వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కాలనీవాసులకు ప్రతిరోజూ ఉచితంగా తాగునీటి సదుపాయం అందుబాటులో ఉంటుందని తెలిపారు.

పూర్వ విద్యార్థుల చేయూత

కోనరావుపేట, జూన్26: మండల కేంద్రానికి చెందిన దండు దేవరాజు ఇటీవల మృతి చెందాడు. ఈ క్రమంలో బాధిత కుటుంబానికి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల పూర్వ విద్యార్థులు (2002-2003లో ఎస్సెస్సీ బ్యాచ్) చేయూతనందించారు. దేవరాజు పిల్లల పేరిట పోస్టాఫీస్‌లో రూ.63, 500 ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి, బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. పూర్వ విద్యార్థులందరికీ బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

రాజన్న ఆలయానికి వెలిచాల విరాళం

వేములవాడ టౌన్, జూన్ 26: వేములవాడ రాజన్న ఆలయానికి కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు రూ.10లక్షల విరాళం అందించారు. ఆలయ అభివృద్ధికి తోడ్పడుతానని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు తన భార్య వెలిచాల రేఖ పేరు మీద రూ.10లక్షల చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు అందించారని అధికారులు తెలిపారు.

స్వామివారికి ప్రత్యేక పూజలు

వేములవాడ టౌన్, జూన్ 26: వేములవాడ రాజన్న అనుబంధ దేవాలయమైన శ్రీ వేణుగోపాల స్వామివారి ఆలయంలో బుధవారం నాలుగో రోజు అధ్యయనోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గురువారం ఉదయం 11గంటలకు రుక్మిణీసత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామివారి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు అర్చకులు తెలిపారు.

విద్యార్థినికి నగదు పురస్కారం

సిరిసిల్ల రూరల్, జూన్ 6: తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లిలోని తెలంగాణ గురుకుల బాలికల గురుకుల కళాశాలకు చెందిన దాసరి మైత్రి ఇంటర్మీడియట్ బైపీసీలో 989 మార్కులతో స్టేట్ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ సెక్రటరీ రూ.15వేల నగదు బహుమతి ప్రకటించగా, బుధవారం కళాశాలలో విద్యార్థిని మైత్రికి ప్రిన్సిపాల్ దర్శనాల పద్మ అందించి అభినందించారు.

హామీలు నెరవేర్చాలని వినతి

ముస్తాబాద్, జూన్ 26: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు శృలం స్వామి డిమాండ్ చేశారు. ఈ క్రమంలో బుధవారం ఆయన ఎంపీడీవో కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. అనంతరం స్వామి మాట్లాడుతూ, మండలంలోని ఇండియన్ గ్యాస్ ఏజెన్సీలో దాదాపు 18వేల మంది లబ్ధిదారులుంటే, ప్రస్తుతం ఏడు వేల మందికి మాత్రమే వంట గ్యాస్ సిలిండర్‌ను రూ.500కే అందిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా అందరికీ ఈ పథకం వర్తింపజేయాలన్నారు. ఇక్కడ నర్సింహులు, కోడె శ్రీనివాస్, పల్లె సత్యంగౌడ్, సుంచు గణేశ్, వంగూరి దిలీప్, రాజు ఉన్నారు.

ఫీజుల నియంత్రణలో ప్రభుత్వం విఫలం

ఇల్లంతకుంట, జూన్ 26: ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులను నియంత్రణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఏబీవీపీ మండల కన్వీనర్ కూనబోయిన ప్రవీణ్ ఆరోపించారు. బుధవారం మండలంలో పాఠశాలల బంద్ చేపట్టి, మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులను నియంత్రించకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఫీజుల నియంత్రణ చేపట్టి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. ఇక్కడ నాయకులు అభిలాష్, సాయి, అశోక్, పరశురాములు, మణిదీప్, సమీర్, తదితరులు ఉన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి: కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

కలెక్టరేట్, జూన్ 26: జిల్లాలో పంచాయతీరాజ్‌శాఖ ద్వారా ఆధ్వర్యంలో చేపడుతున్న పనులన్నింటినీ వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో పంచాయతీరాజ్‌శాఖ అధికారులతో బుధవారం కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో మంజూరైన పనుల వివరాలు.. ఈజీఎస్ కింద చేపట్టిన భవనాల వివరాలు.. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద విద్యాలయాల్లో చేపట్టిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ పంచాయతీరాజ్ శాఖ ఈఈ సూర్యప్రకాశ్, డీఈలు శ్రీనివాస్, సత్యనారాయణ, సుధాకర్‌రెడ్డి, పవనకుమారి, ఏఈలు ఉన్నారు.

రామన్నను కలిసిన బీఆర్ఎస్ నేతలు



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్‌తో నాయకులు

గంభీరావుపేట, జూన్ 26: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మండల బీఆర్ఎస్ నాయకులు బుధవారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. మండల కేంద్రంలోని ఆయా వార్డుల్లో తాగునీటి సమస్య ఉందని వారు కేటీఆర్‌కు వివరించారు. అనంతరం 30రోజులపాటు అమెరిక